ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 21.01.2026 సమయం. 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో వెయ్యి కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టేందుకు అమెరికాకు చెందిన ప్రముఖ విమాన యాన సంస్థ సర్గడ్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.

2. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థను సమస్యల్లోకి నెట్టేశారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు.

3. తెలంగాణను ప్రపంచంతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లే దూరదృష్టి సామర్థ్యం కాంగ్రెస్ పార్టీకే ఉన్నాయని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

4. రాష్ట్రంలో రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి పెట్టాలని వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కోరారు.

దావోస్ సర్గడ్ విమానయాన సంస్థ

వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో దశల వారీగా వెయ్యి కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టేందుకు అమెరికాకు చెందిన ప్రముఖ విమాన యాన సంస్థ  సర్గడ్ ముందుకు వచ్చింది. దావోస్‌లో  జరుగుతున్న  ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో సర్గాడ్ సంస్థ వ్యవస్థాపకుడు , సీఈఓ శ్రీనివాస్ తోట ,   ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యారు.  ఇందుకు సంబంధించిన అవగాహనా ఒప్పందంపై రాష్ట్ర ప్రభుత్వంతో  సర్గడ్ అవగాహనా  ఒప్పందం  కుదుర్చుకుంది.  సర్గడ్ సంస్థ రాష్ట్రంలో మెయింటెనెన్స్ అండ్ రిపేర్ యూనిట్ నెలకొల్పనుంది.  సర్గాడ్ సంస్థకు ఏరోస్పేస్,  రక్షణ,  ఆటోమొబైల్,  అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో విశేష అనుభవం ఉంది.  ఈ సందర్భంగా ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్,     ఆదిలాబాద్‌లలో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నామని, ఈ ప్రాంతాల్లో ఏదైనా ఒక చోట  సర్గడ్ సంస్థ తమ మెయింటెనెన్స్ అండ్ రిపేర్ యూనిట్  కేంద్రం ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని  సంస్థ సీఈఓకు సూచించారు.

DESK

యాడ్- సీఎం దావోస్

డక్టైల్ ఐరన్ పైపుల తయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్ రాష్ట్రంలో 12 వేల 500 కోట్ల రూపాయల పెట్టుబడితో స్టీల్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక

వ్యవస్థ వేదికపై ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ప్రపంచంలో అతిపెద్ద బీరు తయారీ సంస్థ ఏబీ ఇన్ బెవ్... తెలంగాణలో ఇప్పటికే ఉన్న తమ తయారీ యూనిట్ ను విస్తరించేందుకు భారీగా పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది.

మరొక సమావేశంలో టాటా ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి.. విజన్-2047 లక్ష్యాలు, పెట్టుబడులకు ఉన్న అనుకూల విధానాలను వివరించారు.

MSL, DESK

బొగ్గు గనులు – కిషన్ రెడ్డి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థను సమస్యల్లోకి నెట్టేశారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సింగరేణిలో K. చంద్రశేఖర్ రావు కుటుంబం మాటే చెల్లుబాటు అయిందని, టెండర్ల దగ్గర నుంచి చిన్న చిన్న కాంట్రాక్టుల వరకు ప్రతిచోట కేసీఆర్ కుటుంబం ఆడిందే ఆట అన్నట్లు సాగిందని ఆయన అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిని ఫాలో అవుతూ.. సింగరేణిని బంగారు బాతులా వాడుకుంటోందని కిషన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నాణ్యమైన

విద్యుత్ ను అందించేందుకు కేంద్రప్రభుత్వం సింగరేణి సంస్థకు నైనీ కోల్ బ్లాక్ ను కేటాయించిందని, గత ముఖ్యమంత్రి కేసీఆర్ టెండర్లు ఆహ్వానించి వెనక్కి తగ్గారని చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా టెండర్లను ఆహ్వానించి వెనక్కి తగ్గిందని కిషన్ రెడ్డి వివరించారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి, అక్రమాల కారణంగా సంస్థ భవిష్యత్తు అంధకారంలో పడే పరిస్థితి నెలకొందని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

MSL, DESK

కడియం శ్రీహరి

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి అన్నారు. ఈరోజు ఆయన పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్యతో కలిసి స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

పీటీసీ, జనగామ

జగిత్యాల - భట్టి:

తెలంగాణను ప్రపంచంతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లే దూరదృష్టి సామర్థ్యం కాంగ్రెస్ పార్టీకే ఉన్నాయని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ రోజు ఆయన జగిత్యాల జిల్లా ధర్మపురిలో 263 కోట్ల 40 లక్షల విలువైన పనులకు సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.   గత ప్రభుత్వం వ్యవసాయాన్ని భారంగా చేసిందని ,

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగలా జరుపుకుంటోందని అన్నారు. రైతుభరోసా, పంట బీమా , వ్యవసాయ యంత్రాల పంపిణీ , డ్రిప్ సాగు , పంట రుణమాఫీ, సన్నబియ్యానికి క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ వంటి పథకాల ద్వారా రైతుల సంక్షేమం కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు.

రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ను అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో నిర్మిస్తున్నామని వాటికి అవసరమైన నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వం వెనుకాడదని ఉపముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో

మహిళలను లక్షాధికారులుగా మార్చాలనే లక్ష్యంతో వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు భట్టి విక్రమార్క చెప్పారు.

VOICE BYTE: BATTI VIKRAMARKA మహిళ రుణాలు

పీటీసీ, జగిత్యాల

యాడ్ – జగిత్యాల తుమ్మల

వ్యవసాయ యాంత్రీకరణ కింద రైతులకు అవసరమైన పనిముట్లు సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సభలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి పెట్టారని కోరుతూ తుమ్మల నాగేశ్వర్ రావు...

బైట్: తుమ్మల నాగేశ్వర్ రావు

**PM-PRAGATI SPECIAL STORY**

ప్రధానమంత్రి ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ కోసం ప్రారంభించిన ఫ్లాగ్‌షిప్ వేదిక 'ప్రగతి' తన 50వ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయి చేరుకుంది. 2015లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించినప్పటి నుంచి, ప్రగతి వేదిక ద్వారా కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ప్రజా ఫిర్యాదులపై ప్రధానమంత్రి ప్రత్యక్ష సమీక్ష నిర్వహిస్తూ, రియల్ టైమ్ పర్యవేక్షణ, సమస్యల పరిష్కారానికి వీలు కల్పిస్తూ పాలనలో గణనీయమైన మార్పును తీసుకుని రాగలిగారు. కేంద్రం , రాష్ట్రాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకువచ్చే సహకార సమాఖ్య స్ఫూర్తికి ఇది ఒక స్పష్టమైన ఉదాహరణ. గత దశాబ్ద కాలంలో ప్రగతి వేదిక నిర్ణయాలను వేగవంతం చేయడంతో పాటు, కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో జాప్యం కలిగించే సమస్యలను పరిష్కరించడంలో సహాయపడింది బాధ్యతాయుత పాలనకు బలమైన సంస్కృతిని నెలకొల్పింది. ఈ ప్రత్యేక శ్రేణిలో భాగంగా ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి ఎయిమ్స్ ప్రాజెక్టుపై ఒక విశేష కథనాన్ని అందిస్తున్నాం.

మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిని 183.11 ఎకరాల విస్తీర్ణంలో 960 పడకలతో తృతీయ స్థాయి సేవలు అందించే ఆసుపత్రి సముదాయంగా నిర్మించారు . 1618.23 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసిన ఈ సంస్థలో సంవత్సరానికి 125 ఎంబీబీఎస్ సీట్లతో వైద్య కళాశాల ఉండటంతో పాటు, సంపూర్ణ విద్యా, పరిశోధనా వ్యవస్థలు, నివాస మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ సంస్థ 2018లో విజయవాడలోని ప్రభుత్వ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో

తాత్కాలిక క్యాంపస్ నుంచే కార్యకలాపాలను ప్రారంభించింది. 2019 మార్చిలో శాశ్వత క్యాంపస్‌లో అవుట్ పేషెంట్ సేవలను ప్రారంభించింది. అమలు దశలో మంగళగిరి ఎయిమ్స్ కీలక మౌలిక సదుపాయాల సవాళ్లను ఎదుర్కొంది. ప్రాజెక్టు కీలక దశలో ఉన్న సమయంలో, 2018 ఏప్రిల్ 25న ప్రధానమంత్రి ప్రగతి వ్యవస్థ ద్వారా ఈ ప్రాజెక్టును సమీక్షించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలకు స్పష్టమైన, కాలపరిమితితో కూడిన ఆదేశాలను జారీ చేశారు. నిర్మాణ కార్యకలాపాలను అడ్డుకుంటున్న అన్ని అడ్డంకులను తొలగించాలని, క్యాంపస్‌ను సక్రమంగా వేగవంతంగా అభివృద్ధి చేయడానికి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేయడానికి కేంద్రం–రాష్ట్రం మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ప్రాజెక్టును 2023 జనవరి 31న అమలులోకి తీసుకురాగా , 2024 ఫిబ్రవరి 25న ప్రధానమంత్రి అధికారికంగా ప్రారంభించారు. ప్రస్తుతం మంగళగిరి ఎయిమ్స్‌లో రేడియో డయాగ్నోసిస్, న్యూక్లియర్ మెడిసిన్, క్యాన్సర్ చికిత్స వంటి ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. వీటికి తోడుగా డయాలిసిస్, రక్త బ్యాంక్, టెలీమెడిసిన్ అత్యవసర సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ ఆసుపత్రి 41 సాధారణ, సూపర్ స్పెషాలిటీ విభాగాలతో పనిచేస్తూ, ఇప్పటికే 20 వేలకుపైగా ఇన్-పేషెంట్ అడ్మిషన్లతో పాటు 12 వేల అత్యవసర కేసులలో చికిత్స అందించి ఆ ప్రాంతంలో కీలకమైన ఆరోగ్య కేంద్రంగా ఆవిర్భవించింది.

దివ్యాంగులు - సూర్యాపేట

సూర్యాపేట జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల మంజూరు కోసం ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోం దని సూర్యాపేట జిల్లా దివ్యాంగుల , వయోవృద్ధులు సంక్షేమ శాఖ అధికారి కే.నరసింహ రావు తెలిపారు . అర్హులైన దివ్యాంగులు ఈనెల 30వ తేదీలోగా సంబంధిత అధికారులకు తమ దరఖాస్తులు సమర్పించాలనీ కోరారు.

పీటీసీ నల్లగొండ జిల్లా

దివ్యాంగులు - కామారెడ్డి

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తూ.. వారి జీవితంలో వెలుగు నింపడమే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపడుతోందని కామారెడ్డి జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల అన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ ద్వారా దివ్యాంగులు, అంధులు, బధిరులకు అవసరమైన ఉపకరణాలను ఉచితంగా అందజేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు.

PTC – కామారెడ్డి

జంతుగణన - మెదక్

పోచారం అభయారణ్యం కింద ఉన్న మెదక్ జిల్లా బూరుగుపల్లి అటవీ ప్రాంతంలో శాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న జంతు గణనను అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అటవీశాఖ అధికారి జోజీతో కలిసి ఈ రోజు పరిశీలించారు. మూడు రోజులపాటు మాంసాహార జంతువుల గణన , తర్వాత మరో మూడు రోజులపాటు శాకాహార

జంతువుల గణన ఉంటుందని నగేష్ తెలిపారు. మెదక్ జిల్లాలో ఆరు రేంజ్ లు , 98 బిట్ లలో మాంసాహార జంతు గణన కొనసాగుతుందని జిల్లా అటవీశాఖ అధికారి జోజీ తెలిపారు.

నల్లమల రిజర్వ్ ఫారెస్టులో అధికారులు పులుల గణన ప్రారంభించారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని అమ్రాబాద్ రేంజ్ పరిధిలోని ఈర్లపడేలు అటవీ ప్రాంతం నుంచి పులుల గణన ప్రారంభమైంది. అటవీ సిబ్బందితోపాటు పలువురు వాలంటీర్లు ఈ పులులను లెక్కించే కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

మెదక్ జిల్లా పిటిసి, డెస్క్

రోడ్ సేఫ్టీ

రహదారి భద్రతపై ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని జోగులాంబ జిల్లా కలెక్టర్ బియం సంతోష్ అన్నారు. ఈరోజు గద్వాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చేరుకోండి, జీవించండి అవగాహన కార్యక్రమంలో శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు హాజరై.. రహదారి ప్రమాదాల నివారణపై ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

జోగులాంబ గద్వాల జిల్లా, పిటిసి

యాడ్- రోడ్ భద్రత

ప్రజలు తమ వాహనాలకు తప్పనిసరిగా ఇన్స్యూరెన్స్ చేయించాలని , వాహనం నడిపేటప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మోటర్ వెహికల్ ఇన్ స్పెక్టర్ వంశీధర్ సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటతో పాటుగా, పలు గ్రామాల్లో ఆయన ఈరోజు వాహనాలను తనిఖీలు చేశారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు సూచించారు. ఈరోజు హనుమకొండ బీమారంలోని ఒక కళాశాలలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.

పీటీసీ, రాజన్న సిరిసిల్ల జిల్లా, వరంగల్

కవిత - మున్సిపల్ ఎన్నికలు:

త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయట్లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, యువత, మహిళలు ఎవరు కోరినా వారికి మద్దతు ఇస్తామని కవిత వెల్లడించారు. అవసరమైన చోట తనతో పాటు జాగృతి నేతలు ప్రచారం చేస్తారని కవిత చెప్పారు.

DESK

FIR FROM HOME:

కొన్ని ప్రత్యేక సందర్భాల్లో బాధితుల ఇంటి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసే ప్రక్రియకు తెలంగాణ పోలీసు శాఖ శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ లు అనుసరించాలని సీఐడీ చీఫ్ చారుసిన్హా ఆదేశించారు. బాలికలు, మహిళలు.. చదువుకోవడానికి పాఠశాలకు , కార్యాలయాలకు వెళ్లే సందర్భాల్లో ఆకతాయిల నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో వారికి అండగా నిలిచేందుకు పోలీస్ శాఖ ఈ విధానాన్ని తీసుకు వచ్చింది. నేరం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే స్పందించి జీరో ఎఫ్ ఐఆర్ సహా ఏ రూపంలోనైనా కేసు నమోదు చేయాలని భారతీయ నాగరిక్ సురక్షా సంహిత నిబంధనలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో బాధితుల గౌరవానికి, హక్కులకు భంగం కలిగించకుండా పోలీస్ సేవలందించడమే లక్ష్యంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు సీఐడీ ప్రకటించింది.

DESK

SREE SAILAM DAM REPAIRS

శ్రీశైలం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేసేందుకు కేంద్ర జలసంఘం సాంకేతిక నిపుణుల గ్రూపును ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇందులో సీడబ్ల్యూసీ, సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ , సెంట్రల్ వాటర్ అండ్ పవర్

రీసెర్చ్ స్టేషన్  సంస్థలకు చెందినవారు సహా రెండు తెలుగు రాష్ట్రాల ఇంజినీర్లు   , కృష్ణా బోర్డు నుంచి డైరెక్టర్ స్థాయి అధికారి సభ్యులుగా ఉంటారు. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సీడబ్ల్యూసీ లేఖ రాసింది. శ్రీశైలం డ్యాం దిగువ భాగంలో ఆప్రాన్ దెబ్బతినడం,  ప్లంజ్ పూల్ లో భారీ గొయ్యి ఏర్పడి డ్యాం భద్రతకే ప్రమాదం ఏర్పడింది. వీటితో పాటు ప్రాజెక్టు వద్ద చేయాల్సిన మరమ్మతుల గురించి నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ ఇచ్చిన  నివేదిక ప్రకారం శ్రీశైలం జలాశయం డ్యాంకు మరమ్మత్తులు చేయనున్నారు.

DESK

పొన్నం-జీహెచ్ఎంసీ

GHMC పాలకవర్గం వచ్చే నెల 10వ తేదీతో ముగియనుండటంతో.. ఆ తర్వాత బాధ్యత అంతా అధికారులదే అని హైదరాబాద్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన ఈరోజు జీహెచ్ఎంసీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీ గడువు ముగిసిన తర్వాత ప్రజా సమస్యలను తీర్చే విషయంలో గానీ, అభివృద్ధి కార్యక్రమాలనూ అధికారులు సామాజిక బాధ్యతతో నిర్వర్తించాలని అన్నారు. కమిషనర్లు సరైన విధానంలో అధికారులతో పనిచేయించుకోవాలని ఆయన సూచించారు.

DESK